# దొడ్ల హేమంత్‌కుమార్ టూర్స్ & ట్రావెల్స్




(ప్రధానకార్యదర్శి : ఆల్ ఇండియా యాత్రా ఆర్గనైజర్స్ & పిలిగ్రిమిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ఢిల్లీ)

H.O. : Shop No.NB 39, కాళేశ్వరరావుమార్కెట్ (పైభాగంలో) ఓల్డ్ బిల్డింగ్,

వస్త్రలత ఎదురుగా, విజయవాడ-520 001

website : www.dodlastoursandtravels.com

ఫోన్స్ : S.T.D. : 0866 (O) 2422727, 2424145 (R) 2562555 Cell : 94400 30939

Cell : 94945 31001, 98481 24759, 94944 78234


**16 రోజులు** **15 క్షేత్రములు** **6000 కి.మీ.**




# అమర్‌నాథ్-కాశ్మీర్ యాత్ర

**మొదటి యాత్ర : ది.23-6-2019   రెండవ యాత్ర : ది.04-7-2019**

విజయవాడ నుండి 3వ తరగతి ఎ.సి. రైలునందు (పూర్తిబెర్తు), 2x2 పుష్ బ్యాక్ ఎ.సి. డీలక్స్ బస్సు పోను, రాను ఛార్జీలు, ఉదయం పూట కాఫీ, టిఫిన్, రెండు పూటలా శాకాహార భోజనం, ఇద్దరకు ఒక రూమ్ సౌకర్యం (బాల్‌తాల్‌నందు మాత్రం షేరింగ్ టెంట్‌హౌస్) తో, టిక్కెటు 1కి రూ. **32,969/-** లు మాత్రమే. వెంటనే టిక్కెట్టు 1కి.రూ.**15,001/-** లు ప్రతి ఒక్కరు రైలుటిక్కెట్టు నిమిత్తం 4 నెలల ముందుగా అడ్వాన్సుకట్టి తమ టిక్కెట్టు రిజర్వుచేసుకొన కోర్తాం.

జమ్మూ & కాశ్మీర్ ప్రభుత్వం అమర్‌నాథ్ యాత్రికుల నుండి 4 నెలల ముందుగానే అప్లికేషన్‌లు కోరుచున్నారు. అప్లికేషన్‌ఫారం పూర్తిచేసి జమ్మూ & కాశ్మీర్ ప్రభుత్వంవారు నియమించిన డాక్టర్లచే సర్టిఫికేట్‌పొంది దానిని మాకు అందజేయవలయును. 5 పాస్‌పోర్ట్ ఫోటోలనుపంపి వారి అనుమతితో ఐ.డి. కార్డులు పొందవలసి వున్నది. స్థానిక పరిస్థితుల సానుకూలతను బట్టి అప్పటికప్పుడు బాల్‌తాల్ నుండి హెలికాప్టర్ టిక్కెట్లు ఏర్పాటు చేయబడును.


★ ★ ★ ★ 11 రోజుల స్పెషల్ లోపలి పేజిలో ★ ★ ★ ★

## అమర్‌నాథ్ యాత్ర గురించి

కలహ ప్రియుడైన నారదమహర్షి ప్రోత్సాహముతో పార్వతీదేవి ఒకనాడు శివుని మెడలోగల కపాలములు గురించి అడిగినదట. ఇవన్నీ నీ పూర్వజన్మల తాలూకు గుర్తులేనని పరమేశ్వరుడు పలికెనని, పరమేశ్వరుడు అమరుడై వుండగా తానెందుకు జన్మలెత్తవలసి వచ్చినదో తెలుపమని కోరగా, అందుకు అనువైన ప్రదేశము వెదుకుచూ, చివరికి అమర్‌గుహను ఎంచుకొని అచ్చట గల జీవ జంతుజాలాన్ని మాయంచేసి తన అమరత్వం గురించి చెప్పట ప్రారంభించెను. కథను ఆలకిస్తున్న పార్వతీ దేవి మధ్యలోనే "ఊ" కొడుతూ నిద్రించెను. శంకరుడు చెప్పచున్న మిగిలిన కథ ఒక చిలుక పెట్టిన గ్రుడ్డు పూర్తిగా ఊకొట్టి వినెనని గ్రహించి శంకరుడు దానిని నాశనము చేయుటకై ప్రయత్నించగా అప్పటికే చిలుకరూపు దాల్చిన ఆ చిలుక భయముతో పారిపోయి భోజనము చేస్తున్న వ్యాసమహర్షి భార్య గర్భములో నోటి ద్వారా ప్రవేశించి రక్షింపబడెనని, తదుపరి ఆ చిలుకే వ్యాసమహర్షి కుమారుడైన "శుకమహర్షి" గా జన్మించెనని పురాణ గాధ. అమరకథ జరిగిన ఈ అమరేశ్వరుని దర్శించిన భక్తుల కోరికలు తీరి జీవితానంతరం అమరత్వం పొందగలరని శంకరుడు వరమొసంగెను. ఒకనాడు శివుడు తాండవం చేస్తుండగా ఇద్దరు సేవకుల గుసగుసలు విన్న శంకరుడు కోపించి మీరు "గురుగురు" శబ్దం చేసి భంగ పర్చారు కావున గుహాలయం ముందుగా కపోతములుగా పడివుండమని శపించెనట. ఆ జంట కపోతములు నేటికి యాత్రికులకు స్వాగతమిస్తూ కనిపిస్తాయి.

ప్రకృతి సహజంగా ఏర్పడే మంచులింగము వాతావరణ మార్పుల వల్లగాని లక్షలాది మంది సందర్శకుల వలన గాని పూర్తిగా కరిగి అదృశ్యం కావచ్చును. ఏదైనా భక్తుల అదృష్టాన్ని బట్టి వుంటుంది. సాక్షాత్తూ పార్వతీ పరమేశ్వరులు నివశించిన గుహా మందిరం దర్శించామనే సంతృప్తిని పొందవచ్చును.

అమరేశ్వరుని మంచు లింగ దర్శన మౌతుందని చెప్పలేని స్థితి. టిక్కెట్టు క్యాన్సిల్ చేసుకున్న వారికి అడ్వాన్సు వాపస్ యివ్వబడదు. అంతే కాకుండా కాలవ్యవధిని బట్టి మిగిలిన పూర్తి పైకమును కూడా వసూలు చేసే అధికారము కంపెనీకి వుంది. గత అనుభవమును బట్టి తమకు విన్నవిస్తున్నాము. అన్యధా భావించవద్దని మనవి చేస్తున్నాము.

---

### 11 రోజులు - 7 క్షేత్రాలు

**ఢిల్లీ, అమృత్‌సర్, కాట్రా వైష్ణవి దేవి, శ్రీనగర్, బాల్‌తాల్, అమర్‌నాథ్, జమ్మూ లతో ...**

# అమర్‌నాథ్ - కాశ్మీర్ యాత్ర

**మొదటి యాత్ర :**
**ది.23-6-2019**
**ఆదివారం**



**రెండవ యాత్ర :**
**ది.04-7-2019**
**గురువారం**

విజయవాడ నుండి 3వ తరగతి ఎ.సి. రైలునందు (పూర్తిబెర్తు), 2x2 పుష్ బ్యాక్ ఎ.సి. డీలక్స్ బస్సు పోను, రాను ఛార్జీలు, ఉదయం పూట కాఫీ, టిఫిన్, రెండు పూటలా శాకాహార భోజనం, ఇద్దరకు ఒక రూమ్ సౌకర్యం (బాల్‌తాల్‌నందు మాత్రం షేరింగ్ టెంట్‌హౌస్) తో, టిక్కెటు 1కి **రూ.24,849/-లు** మాత్రమే. వెంటనే టిక్కెట్టు 1కి. **రూ.10,002/-లు** ప్రతి ఒక్కరు రైలుటిక్కెట్టు నిమిత్తం 4 నెలల ముందుగా అడ్వాన్సుకట్టి తమ టిక్కెట్టు రిజర్వుచేసుకొన కోర్తాం.






**ఢిల్లీ** భారత రాజధాని నగరం. బిర్లా లక్ష్మీనారాయణ మందిరం, కుతుబ్‌మినార్, తీన్‌మూర్తిభవన్, రాష్ట్రపతి భవన్, పార్లమెంట్‌హౌస్, ఇండియాగేట్, బిర్లాహౌస్, రాజ్‌ఘాట్, అక్షర్‌ధామ్, శాంతివనం, శక్తిస్థల్ మొదలగునవి.

**అమృతసర్** సిక్కుల బంగారు దేవాలయం (దర్బార్‌సాహెబ్), అమృతసరోవర్, బ్రిటీష్ జనరల్ డయ్యర్ నిరంకుశత్వానికి పరాకాష్ట ... జలియన్‌వాలా బాగ్ హత్యాప్రదేశం.

**జమ్మూ** శీతాకాలపు రాజధాని నగరం. శ్రీ రఘునాధస్వామి ఆలయం అందులోగల కోటిలింగాల దర్శనం, రణభీరేశ్వర్ స్వామి మందిరం, అందమైన బజార్లు చూచుట.

**శ్రీనగర్** శ్రీ శంకరాచార్యుల వారి మఠం. కీర్ భవాని అమ్మవారి దర్శనం. డాల్‌లేక్‌లో బోటు షికారు, నెహ్రూపార్కు, నిషాద్‌బాగ్, షాలిమార్, చస్మాసాహి మొదలగు పార్కులు, అందమైన శ్రీనగర్ సుందర దృశ్యములు తిలకించుట.

**బాల్‌తాల్** జన్మానంతరంలో అమరత్వాన్నందించగల మహత్తరమైన **అమర్‌నాథ్** మంచులింగ దర్శనము, పాపములను పారద్రోలి దివ్యత్వాన్ని కల్గిస్తుందని భక్తుల విశ్వాసము. బాల్‌తాల్ నుండి అమర్‌నాథ్‌కు 14 కి.మీ ప్రయాణించుటకు గుఱ్ఱాలు, డోలీలు, హెలికాప్టర్ సౌకర్యము కూడా కలదు. అందుకు అగు ఛార్జీలను యాత్రికులే భరించవలెను. హెలికాప్టర్ దొరకని పక్షంలో గుఱ్ఱాలు లేక డోలీలపైన వెళ్ళి వచ్చుటకు యాత్రికులు సంసిద్ధంగా ఉండవలెను.

**కాట్రా వైష్ణవీదేవి** అష్టాదశ శక్తిపీఠాలలో ఒకటైన త్రికూట పర్వత శ్రేణులయందుగల శ్రీమాతా వైష్ణవీ దేవి దర్శనమునకు రోజులో 24 గంటలూ కొండలు ప్రతిధ్వనించేలా "జైమాతాజీ' నామస్మరణతో కొండలకు ఎగబ్రాకుతూ మహాలక్ష్మీ, మహాకాళి, మహాసరస్వతుల రూపంలో భక్తుల కోర్కెలు తీర్చే తల్లిగా కొలువు తీరివున్న వైష్ణవీ దేవిని దర్శించి భక్తులు తన్మయత్వం చెందుతారు.

**చాముండ** పూర్వయుగంలో చండ మరియు ముండా అనే ఇద్దరు రాక్షసులను శ్రీ అమ్మవారు సంహరించిన కారణముగా చాముండా అనే పేరు వచ్చింది.

**జ్వాలాముఖి** సతీదేవి నాలుక పడిన ప్రదేశము. అష్టాదశ శక్తి పీఠములలో 15వదిగా విరాజిల్లుతున్న మాతా జ్వాలాముఖి అమ్మవారు భక్తులకు 9 జ్వాలా రూపములలో దర్శనమిస్తుంది. అందువలన ఇక్కడ అమ్మవారిని జ్వాలాముఖి అని పిలుస్తారు.

**కాంగడా వజ్రేశ్వరి** సతీదేవి చెవులు పడిన ప్రదేశం. 51 శక్తి పీఠములలో శక్తివంతమైన తల్లిగా ప్రసిద్ధి చెందిన మాత వజ్రేశ్వరిదేవి దర్శనం. పాండవులచే పూజింపబడిన మాతావజ్రేశ్వరి.

**చింతాపూర్ణి** సతీదేవి పాదము పడిన ప్రదేశము. 51 శక్తి పీఠములలో ప్రసిద్ధి చెందిన చింతలు తీర్చేతల్లి చింతాపూర్ణిమ. ఇక్కడి అమ్మవారిని చిన్న మస్తికదేవి అనే పేరుతో కూడా పిలుస్తారు.


మొఘల్ గార్డెన్స్ - శ్రీనగర్


గుల్మార్గ్ - కాశ్మీర్















**నైనాదేవి** సతీదేవి కుడికన్ను పడిన ప్రదేశము. 51 శక్తి పీఠములలో ప్రసిద్ధి చెందిన నైనాదేవి దర్శనం పవిత్రమైనది. సంస్కృత భాషలో నయనం అనగా కన్ను. అందువలన అమ్మవారిని నైనాదేవి అని పిలుస్తారు.

**బాక్రా-నంగల్** లక్షలాది ఎకరాల పొలాలకు నీరందించే నవభారత నిర్మాణము, బాక్రా-నంగల్ డ్యాంలు చూడదగినవి.

**చండీఘర్** పంజాబ్, హర్యానా రాష్ట్రముల సంయుక్త రాజధాని నగరము, మోడల్ సిటి, రాక్‌గార్డెన్, గల్ఫ్‌లేక్ మొదలగునవి.

**కురుక్షేత్రం** సూర్యకుండ్ స్నానం, పాండవ-కౌరవ యుద్ధభూమి, గీతా మందిరం, భీష్ముని అంపశయ్య మొదలగునవి. **విజయవాడతో యాత్ర సమాప్తం.**












అమర్‌నాథ్ యాత్ర స్థానిక రాజకీయ వాతావరణ పరిస్థితులకు అనుగుణముగా మార్పులు చేయుటకు యాత్ర ఆర్గనైజర్‌కు పూర్తి హక్కులు కలవు. యాత్రీకులంతా ఆర్గనైజర్‌తో సహకరించగలరు. అమర్‌నాథ్ వైష్ణోదేవి దర్శనమునకు హెలికాప్టర్ టిక్కెట్లు కావలసినవారు 3 నెలలు ముందుగా తెలియజేయగలరు.

అమర్‌నాథ్ నందలి మంచులింగ దర్శనము కైవల్య ప్రాప్తికి సోపానములని పౌరాణిక ఐతిహ్యము.

30 కంటే ఎక్కువ మంది ఉన్నచో మీరు కోరిన తేదీలలో మీరు కోరిన యాత్రలను ఏర్పాటు చేయగలము.